1 St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 202 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 17 జూన్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 202 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 17 June 2025 PAGES : 8 PRICE : 3/-

## మంత్రి నారా లోకేశ్ చొరవతోనే ఇది సాధ్యమైంది



- 'తల్లికి వందనం' పథకంతో ప్రతి ఇంట్లో సంతోషాలు వెల్లివిరిశాయి
- ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం
- ఏడాదిలోనే రూ.10,091 కోట్లు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ

2

## ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కు రూ.10 లక్షల విరాళం ప్రకటించిన మంత్రి నాదెండ్ల

- కొలకలూరులో సెర్ప్ ఆధ్వర్యంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటు
- కోటి రూపాయల విలువైన భూమిని విరాళంగా ఇచ్చిన పొన్నెకంటి కుటుంబం
- ప్రభుత్వంపై ప్రజలకు పెరుగుతున్న నమ్మకానికి ఇది నిదర్శనమన్న మంత్రి మనోహర్ -మిగతా 2లో




## ప్రధాని మోదీకి సైప్రస్ అత్యున్నత పురస్కారం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 16)

ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ ద్వీపదేశమైన సైప్రస్ పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. మోదీకి సైప్రస్ అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3'ను ప్రదానం చేశారు. ఈసందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఇక్కడి ప్రభుత్వానికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవమన్నారు. రెండు దేశాల సంస్కృతి, సోదరభావం, వసుధైవ కుటుంబకం భావనకు ప్రతీక అని చెప్పారు. ఈ అవార్డును ఇరుదేశాల మధ్య ఉన్న స్నేహానికి అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ గుర్తింపు ఇరుదేశాల శాంతిభద్రతలు, సార్వభౌమాధికారం, ప్రాంతీయ సమగ్రత, శ్రేయస్సుపై పరస్పర నిబద్ధతను మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు. భారత్-సైప్రస్ మధ్య ఉన్న -మిగతా 2లో

## కేశినేని నాని ఓటుతో... మరో మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకున్న టీడీపీ

కొండపల్లి మున్సిపాలిటీలో టీడీపీ గెలుపు
ఒక్క ఓటుతో టీడీపీ విజయం
ఎంపీగా ఉన్నప్పుడు టీడీపీకి ఓటు వేసిన కేశినేని నాని




(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 16)

ఎన్టీఆర్ జిల్లాలోని కొండపల్లి మున్సిపాలిటీ ఛైర్మన్ పీఠాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. టీడీపీ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు ఛైర్మన్ గా.... గతంలో ఇండిపెండెంట్‌గా గెలిచి టీడీపీకి మద్దతు ప్రకటించిన శ్రీదేవి వైస్ ఛైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. ఈ విజయంతో టీడీపీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. వివరాల్లోకి వెళితే, కొండపల్లి మున్సిపాలిటీలో మొత్తం 29 వార్డులు ఉన్నాయి. గత ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ చెరో 14 స్థానాల్లో గెలుపొందగా, ఒక స్థానంలో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. ఇండిపెండెంట్‌గా గెలిచిన మాట్లాడేప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని మహేశ్‌కుమార్ గౌడ్ సూచించారు.

# విశాఖలో యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన సీఎం చంద్రబాబు

అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్ల పరిశీలనకు విశాఖ వెళ్లిన సీఎం చంద్రబాబు
జూన్ 21న విశాఖ ఆర్కే బీచ్‌లో యోగా డే, హాజరుకానున్న ప్రధాని మోదీ
సుమారు ఐదు లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం




2




## ఇరాన్ ప్రకటనను ఖండించిన పాక్ రక్షణ మంత్రి

ఇజ్రాయెల్ అణుదాడి చేస్తే పాక్ ప్రతీకారం.. ఇరాన్ కీలక నేత వ్యాఖ్య
ఈ వాదనను తోసిపుచ్చిన పాకిస్థాన్ రక్షణ శాఖ
ఇజ్రాయెల్ అప్రకటిత అణ్వాయుధాలపై పాక్ ఆందోళన
ముస్లిం దేశాలు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఒక్కటవ్వాలని పిలుపు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 16)

ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంలో పాకిస్థాన్ ప్రభుత్వం ఇరాన్ కు మద్దతు ప్రకటించింది. అయితే, ఇరాన్ కు మద్దతుగా ఇజ్రాయెల్ పై అణు దాడి చేస్తామనే ప్రచారాన్ని పాక్ రక్షణ మంత్రి ఖండించారు. అదేసమయంలో అణ్వాయుధ లెక్కలను వెల్లడించని ఇజ్రాయెల్ పై పాక్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్ తమపై అణు బాంబు ప్రయోగిస్తే పాకిస్థాన్ వెంటనే ఇజ్రాయెల్‌పై అణుదాడికి దిగుతుందని ఇరాన్‌కు చెందిన ఒక సీనియర్ అధికారి నిన్న సంచలన ప్రకటన చేశారు. ఈ ప్రకటన -మిగతా 2లో

## మంత్రి పొంగులేటిపై పీసీసీ చీఫ్ ఆగ్రహం



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 16)

తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పై టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల అంశంతో ముడిపడి ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలపై పొంగులేటి ప్రకటన చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. క్యాబినెట్‌లో చర్చించాల్సిన అంశాలను ముందుగానే మీడియాతో మాట్లాడితే ఎలా అని సీరియస్ అయ్యారు. పార్టీలో చర్చించకుండా అలాంటి ప్రకటనలు చేయొద్దన్నారు. ఒకరి మంత్రిత్వశాఖ అంశంపై వేరొకరు మాట్లాడటం ఏంటని మహేశ్‌కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాలపై మంత్రులు మాట్లాడేటప్పుడు అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. మంత్రులు వారి శాఖల పరిధిలోని అంశాలపైనే మాట్లాడాలని.. సున్నిత, కోర్టు పరిధిలోని అంశాలపై -మిగతా 2లో

## మాపై నమ్మకంతో ఎన్డీయేను ప్రజలు మూడుసార్లు గెలిపించారు: పురందేశ్వరి

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 16)

ప్రజలు తమపై నమ్మకంతో కేంద్రంలో మూడుసార్లు ఎన్డీయే కూటమిని గెలిపించారని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ప్రభుత్వ సుపరిపాలన, పేదల సంక్షేమంపై రాజమహేంద్రవరంలో ఆమె సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

"2047 నాటికి మనం 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలి. ప్రధాని మోదీ ఏ పథకం చేపట్టినా పేదలను కేంద్ర బిందువుగా చేసుకుని కార్యక్రమాలు చేపడతారు. గతంలో కేవలం ఏడు కోట్ల మంది మాత్రమే బ్యాంకింగ్ రంగానికి దగ్గరగా ఉండేవారు. ప్రస్తుతం 52 కోట్ల మందికి సేవలు అందుతున్నాయి. దేశవ్యాప్తంగా 15 కోట్ల మందికి జలజీవన్ మిషన్ కింద మంచినీటి సరఫరా జరుగుతోంది. 12 కోట్ల మందికి మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాం" అని పురందేశ్వరి తెలిపారు.



## బీసీసీఐపై తీవ్ర ఆరోపణలు చేసిన యువీ తండ్రి యోగరాజ్ సింగ్

2011 ప్రపంచకప్ తర్వాత
సీనియర్ల కెరీర్లను నాశనం చేశారని యోగరాజ్ ఆరోపణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 16)

భారత క్రికెట్ జట్టు మాజీ ఆటగాడు యువరాజ్ సింగ్ తండ్రి యోగరాజ్ సింగ్ సంచలన ఆరోపణలు చేశారు. 2011లో భారత జట్టు ప్రపంచ కప్ గెలిచిన తర్వాత, నాటి బీసీసీఐ సెలెక్టర్లు పలువురు సీనియర్ ఆటగాళ్ల కెరీర్లను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీశారని ఆయన మండిపడ్డారు. ఇటీవల ఓ క్రీడా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2011-12 సంవత్సరాల్లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా పర్యటనలలో భారత జట్టు ఘోరంగా విఫలమైన అనంతరం, ఏకంగా ఏడుగురు కీలక ఆటగాళ్లను పాతాళంలోకి తొక్కేశారని యోగరాజ్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు."ఎలాంటి కారణం లేకుండా మీరు ఆ కుర్రాళ్లను -మిగతా 2లో



## లోకేశ్ కు బాధ్యతలు అప్పగించండి ఒవైసీ సంచలన వ్యాఖ్యలు

చంద్రబాబు, లోకేశ్ ఎంఐఎం అధినేత అసద్ తీవ్ర వ్యాఖ్యలు
టీడీపీలో జూనియర్ ఎన్టీఆర్ అంశాన్ని లేవనెత్తిన ఒవైసీ
నారా లోకేష్ నాయకత్వ పటిమపై అసదుద్దీన్ సందేహాలు
బీజేపీతో చంద్రబాబు పొత్తును విమర్శించిన ఎంఐఎం చీఫ్
ఏపీ రాజకీయాల్లో ఒవైసీ కామెంట్స్‌తో కొత్త చర్చ



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 16)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయాల నుంచి విరమించుకుని, ఆయన కుమారుడు, ప్రస్తుత మంత్రి నారా లోకేశ్ కు బాధ్యతలు అప్పగించాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సంచలన సూచన చేశారు. ఆదివారం రాత్రి కర్నూలు జిల్లా ఆదోనిలో జరిగిన ఒక బహిరంగ సభలో ఒవైసీ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఆదోనిలో జరిగిన సభలో ప్రసంగించిన అసదుద్దీన్ ఒవైసీ, ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. "చంద్రబాబు నాయుడు గారూ, మీకు చెబుతున్నా, మీరు లోకేశ్ భవిష్యత్తును (రాజకీయంగా) నాశనం చేస్తున్నారు. మీ తర్వాత ఎలాగైనా మీ కొడుకే కదా (వారసుడిగా) బాధ్యతలు స్వీకరిస్తాడు... -మిగతా 2లో

**మొదటిపేజీ తరువాయి**

# మంత్రి నారా లోకేశ్ చొరవతోనే ఇది సాధ్యమైంది

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 16)**

తెలుగుదేశం పార్టీ సంక్షేమానికి మారుపేరుగా నిలుస్తోందని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. పాఠశాలలు తెరిచిన తొలిరోజే 4.81 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.718.95 కోట్లు జమ చేశామని, విద్యార్థులకు స్కూల్ కిట్లు, బ్యాగులు అందించామని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ చొరవతో ఇది సాధ్యమైందని, ఇది ఒక రికార్డు అని కొనియాడారు. గత వైసీపీ ప్రభుత్వం పిల్లలను చదివించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే, ఈ పథకం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యార్థులందరినీ చదివించాలని ప్రోత్సహిస్తున్నారని నసీర్ అహ్మద్ వివరించారు. 'తల్లికి వందనం' పథకాన్ని వైసీపీకి మరణశాసనంగా ఆయన అభివర్ణించారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 'అమ్మఒడి' కింద రూ.24 వేల కోట్లు ఖర్చు చేస్తే, తమ కూటమి ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 'తల్లికి వందనం' కోసం రూ.10,091 కోట్లు కేటాయించిందని వివరించారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ ఒక్కొక్కరికి రూ.13,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని, కొందరు ఐదుగురు పిల్లలున్న తల్లులకు రూ.65,000, ఒక కుటుంబంలో 12 మంది పిల్లలకు రూ.1,56,000 కూడా జమ చేశామని నసీర్ అహ్మద్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఒక్కరికే పరిమితం చేసి మోసం చేసిందని ఆరోపించారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా చంద్రబాబు 'పీ4' విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. ' గతంలో కేవలం 42 లక్షల మందికే 'అమ్మఒడి'అందిందని, తల్లికి వందనం' ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతోందని వివరించారు. మైనార్టీలకు కూడా కూటమి ప్రభుత్వంలో 54 శాతం అధికంగా ప్రయోజనం కలిగిందని తెలిపారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం విధ్వంసం నుంచి నేడు అభివృద్ధి వైపు పయనిస్తోందని, సూపర్ సిక్స్ హామీల అమలుతో వైసీపీ నేతల్లో వణుకు మొదలైందని నసీర్ అహ్మద్ వ్యాఖ్యానించారు.

## ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కు రూ.10 లక్షల విరాళం ప్రకటించిన మంత్రి నాదెండ్ల

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 16)**

తెనాలి మండలం కొలకలూరు గ్రామ పంచాయతీలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (సెర్ప్-ఎంఎస్ఎంఈ) అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తన కుటుంబం తరపున 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా, ముఖ్యంగా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారి ఆర్థిక స్వావలంబనకు బాటలు వేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు.సోమవారం నాడు తెనాలిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. కొలకలూరు గ్రామానికి చెందిన పొన్నెకంటి సువర్చల శశికిరణ్ కుటుంబ సభ్యులు తమ పొన్నెకంటి పోతురాజు ట్రస్ట్ పేరు మీద సుమారు కోటి రూపాయలు విలువ చేసే ఎకరం భూమిని ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వానికి విరాళంగా అందజేశారు. ఈ భూమిని సెర్ప్ అధికారులకు మంత్రి మనోహర్ సమక్షంలో అప్పగించారు. ఈ సందర్భంగా దాతల సేవా నిరతిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం మంత్రి మనోహర్ మాట్లాడుతూ, కొలకలూరు గ్రామాభివృద్ధికి తమ కుటుంబం తరపున ఈ చిన్న చేయూత (రూ.10 లక్షలు) అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెరుగుతోందనడానికి ఇటువంటి భూదానాలు, విరాళాలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ద్వారా కేవలం ఉపాధి మాత్రమే కాకుండా, అవసరమైన నైపుణ్య శిక్షణ కూడా అందించి, తయారైన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి ఎగుమతులను ప్రోత్సహిస్తామని మంత్రి వివరించారు. కొలకలూరును రాష్ట్రంలోనే ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ శ్రీమతి సంజనా సింహ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీకి సైప్రస్ అత్యున్నత పురస్కారం

క్రియాశీల భాగస్వామ్యం భవిష్యత్తులో కొత్త శిఖరాలను చేరుకుంటుందని మోదీ విశ్వాసం వ్యక్తంచేశారు. ఇరుదేశాలు తమ దేశాల పురోగతిని బలోపేతం చేయడమే కాకుండా సురక్షితమైన, శాంతియుత వాతావరణాన్ని నిర్మించడానికి దోహదపడతాయన్నారు.

మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం సాయంత్రం సైప్రస్ చేరుకున్నారు. ఆయనకు లార్నాకా అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆ దేశాధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ సాదర స్వాగతం పలికారు. రెండు దశాబ్దాల తర్వాత భారత ప్రధాని సైప్రస్‌కు వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. భారత్, సైప్రస్ సంబంధాల్లో గణనీయ ప్రగతికి ఈ పర్యటన దోహదం చేయనుందని.. ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడులపై మరింతగా కలిసి పనిచేసే అవకాశముంది అని మోదీ పేర్కొన్నారు. సైప్రస్ పర్యటన అనంతరం.. ప్రధాని మోదీ కెనడా వెళ్లి అక్కడ జరగనున్న జీ7 సదస్సులో పాల్గొంటారు. అక్కడి నుంచి క్రొయేషియా పర్యటనకు వెళ్తారు.

## కేశినేని నాని ఓటుతో... మరో మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకున్న టీడీపీ

శ్రీదేవి టీడీపీకి మద్దతు తెలపడంతో ఆ పార్టీ బలం 15కు చేరింది. అదే సమయంలో, అప్పటి వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తన ఎక్స్ అఫిషియో ఓటును వైసీపీకి వేయడంతో ఆ పార్టీ బలం కూడా 15కు సమమైంది.ఈ తరుణంలో, అప్పటి పార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని టీడీపీకి అనుకూలంగా తన ఎక్స్ అఫిషియో ఓటును వినియోగించుకున్నారు. అయితే, ఈ ఓటు చెల్లుబాటుపై వైసీపీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు, 2021లో కేశినేని నాని వేసిన ఎక్స్ అఫిషియో ఓటు చెల్లుతుందని స్పష్టం చేస్తూ సీల్డ్ కవర్‌లో ఆదేశాలు జారీ చేసింది. దీంతో టీడీపీ బలం 16కు పెరిగింది.ఈ క్రమంలో ఈరోజు భారీ బందోబస్తు మధ్య సీల్డ్ కవర్ ను తెరిచి అధికారులు ఫలితాలను ప్రకటించారు. చెన్నుబోయిన చిట్టిబాబు కొండపల్లి మున్సిపల్ చైర్మన్‌గా, శ్రీదేవి వైస్ చైర్మన్‌గా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. కీలకమైన మున్సిపాలిటీని టీడీపీ దక్కించుకోవడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ విజయోత్సవాలు జరుపుకున్నారు.

# విశాఖలో యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన సీఎం చంద్రబాబు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 16)**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు విశాఖపట్నంలో పర్యటించారు. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో చేపట్టనున్న 'యోగాంధ్ర' కార్యక్రమం ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొననుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా జరగనున్న ఈ యోగా దినోత్సవ కార్యక్రమానికి సుమారు ఐదు లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆర్కే బీచ్‌తో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన ఏర్పాట్లను ముఖ్యమంత్రి చంద్రబాబు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. యోగాంధ్ర 2025 నోడల్ అధికారి ఎంటీ కృష్ణబాబు... యోగా దినోత్సవం కోసం చేసిన ఏర్పాట్లను ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే, బీచ్ రోడ్డు వెంబడి వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని విశాఖ జిల్లా కలెక్టర్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు 607 సచివాలయాల సిబ్బంది హాజరవుతున్నారని, వారిని సమన్వయం చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనే వారితో ముందుగా మాక్ యోగా నిర్వహించాలని ఆయన సూచించారు. కార్యక్రమం జరిగే రోజు ఉదయం 6:30 గంటల నుంచి 8:00 గంటల వరకు ఈ మాక్ యోగా నిర్వహించాలని స్పష్టం చేశారు.

ప్రధానమంత్రితో పాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందున భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, సామాన్య ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు వచ్చేవారి వాహనాల పార్కింగ్ కోసం చేసిన ఏర్పాట్ల గురించి కూడా సీఎం ఆరా తీశారు. ఆర్కే బీచ్‌లోని ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్‌కు వెళ్లి అక్కడ కూడా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఇరాన్ ప్రకటనను ఖండించిన పాక్ రక్షణ మంత్రి

ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశం కావడంతో పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ముహమ్మద్ ఆసిఫ్ తాజాగా స్పందించారు. అణు దాడికి సంబంధించి ఇరాన్ కు ఎలాంటి హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు.అణు ప్రతీకారం గురించి ఎలాంటి చర్చ లేనప్పటికీ, ఇజ్రాయెల్‌తో ఘర్షణ విషయంలో పాకిస్థాన్ ఇరాన్‌కు బహిరంగంగా మద్దతు ప్రకటించింది. టెహ్రాన్‌పై దాడి జరిగిన అనంతరం, "ఇరాన్‌కు అండగా నిలుస్తామని" పాకిస్థాన్ పేర్కొంది. జూన్ 14న పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలో రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. ముస్లిం దేశాలు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఏకం కావాలని, లేదంటే ఇరాన్, పాలస్తీనాలకు పట్టిన గతే తమకూ పడుతుందని హెచ్చరించారు. ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలున్న ముస్లిం దేశాలు వాటిని తెంచుకోవాలని, ఇస్లామిక్ సహకార సంస్థ (ఓఐసీ) సమావేశమై ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించాలని ఆయన పిలుపునిచ్చారు.

## బీసీసీఐపై తీవ్ర ఆరోపణలు చేసిన యువీ తండ్రి యోగరాజ్ సింగ్

నాశనం చేశారు," అంటూ యోగరాజ్ సింగ్ ఆనాటి సెలెక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో కీలక సభ్యులైన గౌతమ్ గంభీర్, యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్, జహీర్ ఖాన్, మహమ్మద్ కైఫ్, వీవీఎస్ లక్ష్మణ్, రాహుల్ ద్రవిడ్ వంటి వారిని క్రమంగా పక్కన పెట్టారని ఆయన ఆరోపించారు. రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్ ఆ తర్వాత టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించగా, మిగిలిన ఆటగాళ్లను అన్ని ఫార్మాట్ల నుంచి దశలవారీగా తప్పించారని, 2015 ప్రపంచ కప్ ప్రణాళికల్లో వారికి చోటు దక్కకుండా చేశారని యోగరాజ్ సింగ్ గుర్తు చేశారు.

ఆ సమయంలో ఎంఎస్ ధోనీ కెప్టెన్సీ చుట్టూ నెలకొన్న గందరగోళాన్ని కూడా యోగరాజ్ సింగ్ ప్రస్తావించారు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత జట్టు 0-4 తేడాతో వైట్‌వాష్ అయిన తర్వాత, మాజీ క్రికెటర్ మొహిందర్ అమర్నాథ్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ ధోనీని కెప్టెన్సీ నుంచి తొలగించాలని నిర్ణయించిందని ఆయన తెలిపారు. అయితే, అప్పటి బీసీసీఐ అధ్యక్షుడు ఎన్. శ్రీనివాసన్ జోక్యం చేసుకుని ఆ నిర్ణయాన్ని అడ్డుకున్నారని యోగరాజ్ సింగ్ ఆరోపించారు.

గతంలో, 2012లో సీఎన్ఎన్-ఐబీఎన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మొహిందర్ అమర్నాథ్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించారు. సెలెక్టర్లను స్వతంత్రంగా పనిచేయనివ్వడం లేదని, భారత క్రికెట్ ప్రయోజనాల దృష్ట్యా నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ తమకు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు యోగరాజ్ గుర్తు చేశారు. అంతర్గత ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, ధోనీ 2014 చివరి వరకు టెస్టుల్లో కెప్టెన్‌గా కొనసాగాడు. ఆ తర్వాత 2017 జనవరి వరకు పరిమిత ఓవర్ల క్రికెట్‌లో జట్టును నడిపించాడు. అనంతరం విరాట్ కోహ్లీ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు.

## లోకేశ్ కు బాధ్యతలు అప్పగించండి ఒవైసీ సంచలన వ్యాఖ్యలు

జూనియర్ ఎన్టీఆర్ రాడు కదా? మీరు లోకేశ్ ను గందరగోళంలో పడేస్తున్నారు" అని ఒవైసీ అన్నారు. చంద్రబాబు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేశారని గుర్తుచేస్తూ, "మీరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు 5 సంవత్సరాలు పనిచేశారు. అది చాలు. ఇప్పుడు మీ కుమారుడి విషయం చూసుకోండి (బాధ్యతలు అప్పగించండి)" అని ఒవైసీ వ్యాఖ్యానించారు.

# చిల్లచెట్లను శుభ్రం చేసిన అధికారులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)**

సోమవారం 27 డివిజన్‌లోని సీతారాంపురంలోని ఒక పాడుపడిపోయిన బిల్డింగ్ వద్ద చిల్ల చెట్లు, గానుగ చెట్లు పెరిగి ఆ చుట్టుపక్కల ఇళ్లల్లోకి పాములు వస్తున్నాయి అని డివిజన్, యూనిట్ ఇన్చార్జ్ పప్పు శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వెళ్లారు. వారు వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా వారు కూడా స్పందించి జెసిబితో అక్కడ మొత్తం శుభ్రం చేయించారు హెచ్ఎంవోకు మున్సిపల్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## విక్కీ మీడియా ఆధ్వర్యంలో అలరించిన చిన్నారుల ఫ్యాషన్ షో

### విజేతలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించిన జనసేన నాయకులు కంది రవి శంకర్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)**

విక్కీ మీడియా ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో ప్రధమంగా కిడ్స్ ఫ్యాషన్ వీక్ సీజన్ వన్ నిర్వహించడం అభినందనీయమని జనసేన జిల్లా నాయకులు రవిశంకర్ గ్రూప్ చైర్మన్ కందిర శంకర్ అన్నారు. ఒంగోలు రవి ప్రియ మాల్ లో జరిగిన కిడ్స్ ఫ్యాషన్ షోకు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలైన చిన్నారులకు సర్టిఫికెట్స్ మెడల్స్ అందజేశారు. విక్కీ మీడియా ఆర్గనైజర్ నూక తోటి వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కిడ్స్ ఫ్యాషన్ షో కు పెద్ద ఎత్తున చిన్నారులు వారి తల్లిదండ్రులు హాజరు కావడం ఒంగోలు నగరంలో ఒక కొత్త ఇచ్చినట్లు అయిందని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా చిన్న పిల్లలకు ఫ్యాషన్స్ షో నిర్వహించటం పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని తెలిపారు. ఎప్పుడూ చదువు ఒకటే కాకుండా ఇతర అంశాలలో కూడా చిన్నారులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విజేత అయిన చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విక్కీ మీడియా టీం నాని, విజయ్, రవి చంద్ర, ప్రవల్లిక, సిరి, వైష్ణవి, దివ్య, అనురాధ, ఆనంద్, లక్కీతో పాటు జడ్జిలు సందీప్, గోపి, రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలకు తోడుగా వైసీపీ పార్టీ

### దర్శి ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)**

కార్యకర్తలకు తోడుగా వైసీపీ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పొదిలిలో జగన్ పర్యటన సందర్భంగా రాళ్ళదాడి కేసులో అరెస్టు అయ్యి.. ఒంగోలు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న వైసీపీ నాయకులు, కార్యకర్తలను ములాకత్ ద్వారా సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం ఏకపక్షంగా వ్యవహరిస్తోందన్నారు. పోలీసులు దాడికి పాల్పడిన టిడిపి వారిని వదిలేసి.. వైసీపీ కార్యకర్తలపై కేసులు బనాయిస్తున్నారని పేర్కొన్నారు. తప్పుడు కేసులుపై చట్టప్రకారం న్యాయ పోరాటం చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైసిపి ఇన్ఛార్జి డాక్టర్ మేరుగు నాగార్జున, మార్కాపురం వైసీపీ ఇన్ఛార్జి , గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జి చుండూరి రవిబాబు, ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి బత్తుల బ్రహ్మానందరెడ్డి, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ వైఎం ప్రసాద రెడ్డి (బన్నీ), చీరాల వైసిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్మూరి కనకారావు, చీమకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, ఒంగోలు నగర అధ్యక్షులు కటారి శంకర్, దుంపా చెంచిరెడ్డి, నల్లమలపు కృష్ణా రెడ్డి, ఇనగంటి పిచ్చిరెడ్డి, కోటిరెడ్డి, దేవా, బెజవాడ శ్రీరామ మూర్తి, సురేష్, పమిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ఏసిబి వలలో అవినీతి చేప

## రూ.30 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఇరిగేషన్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు
## వివరాలు వెల్లడించిన ఏసిబి డిఎస్పీ ఎస్ శిరీష






(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 16)

ఏసీబీ అధికారుల వలలో అవినీతి చేప చిక్కింది. మార్కాపురం ఇరిగేషన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రీనివాసరావు కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డి నుండి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డిఎస్పీ ఎస్ శిరీష రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసిబి దాడికి సంబంధించి ఒంగోలు డిఎస్పీ ఎస్ శిరీష మీడియాతో మాట్లాడుతూ శ్రీనివాసరెడ్డి అనే కాంట్రాక్టర్ మూడు అభివృద్ధి పనులు చేశారు. పెండింగ్ బిల్లులు అప్రూవల్ చేసేందుకు సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు రూ.30 వేలు లంచం డిమాండ్ చేశాడన్నారు. లంచం ఇవ్వడానికి ఇష్టపడని కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడన్నారు. దీంతో కాంట్రాక్టర్ నుండి సోమవారం తన కార్యాలయంలో రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పథకం ప్రకారం వలపన్ని పట్టుకున్నారు. ఈ దాడుల్లో ఏసీబీ ఇన్స్‌పెక్టర్లు రమేష్ బాబు, శేషు, సబ్ ఇన్స్‌పెక్టర్లు ప్రసాద్, మస్తాన్ షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

# పి 4 బంగారు కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 16)

పి 4 బంగారు కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి 4 కింద డిఆర్డిఏ దత్తతకు తీసుకున్న బంగారు కుటుంబాలకు చేయూతనందించే కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. బంగారు కుటుంబాల జీవనస్థితిగతులను పరిగణాలలోకి తీసుకున్న డి ఆర్ డి ఏ 13 కుటుంబాలను దత్తత తీసుకుంది. వారికి స్థిరమైన జీవనోపాదులు కల్పించడం కొరకు రూ.10.95 లక్షలను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు. చెక్కు రూపంలో నగదును బంగారు కుటుంబాలకు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఒకరికి బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్, ముగ్గురికి వినికిడి యంత్రాలను ఉచితంగా పంపిణీ చేశారు. బంగారు కుటుంబాలకు జిల్లా అధికారులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 విధానం బాపట్ల జిల్లాలో అమల్లోకి వచ్చిందన్నారు. అట్టడుగున, అత్యల్ప ఆదాయం ఉన్న కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం సర్వే ద్వారా గుర్తించి బంగారు కుటుంబాలుగా నామకరణం చేసిందన్నారు. అలాంటి కుటుంబాలు బాపట్ల జిల్లాలో 62వేలు ఉన్నాయన్నారు. వారికి చేయూతనందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. దీంతో జిల్లా అధికారులు, బ్యాంక్ అధికారులు 300 మంది మార్గదర్శిలుగా సంబంధిత వెబ్ పోర్టల్ లో తమ పేర్లు నమోదు చేసుకున్నారని వివరించారు. రూ.50 లక్షలకు మించి వార్షికాదాయం ఉన్న కుటుంబాలను మార్గదర్శిలుగా గుర్తించిందన్నారు. అలాంటి మార్గదర్శిలు 6000 మంది నమోదయాలన్నారు. బంగారు కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మార్చడమే లక్ష్యంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. పి-4 విధానంపై విస్తృత ప్రచారం చేయాలని ఆయన సూచించారు. ఎస్.ప్రవీణ గొర్రెల పెంపకం కొరకు రూ.రెండు లక్షలు, టి లక్ష్మి గృహ నిర్మాణం కొరకు రూ.రెండు లక్షలు, కె.అరుణ కిరాణా దుకాణం కొరకు రూ.ఒక లక్ష, షేక్ కరిష్మా ఇంటి నిర్మాణం కొరకు రూ.ఒక లక్ష, కె.పోలేరమ్మ చేపల వ్యాపారం కొరకు రూ.ఒక లక్ష, సింగోతు లక్ష్మి వ్యవసాయం కొరకు రూ.ఒక లక్ష, తోట కనకమ్మ ఇంటి అప్పు కొరకు రూ.ఒక లక్ష, ఎం. మేరి కూరగాయల (తరువాయి 4లో...)

# తల్లికి వందనం పథకం ప్రయోజనం

## దక్కలేని అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)

తల్లికి వందనం పథకం కింద ఆర్థిక ప్రయోజనం దక్కలేదంటూ వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం మండల స్థాయి అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాల పై ప్రకాశం భవనం నుంచి జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణతో కలిసి ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కింద లబ్ధిదారుల వివరాలను, అనర్హుల వివరాలను కూడా ప్రజలకు అందుబాటులో ఉంచాలని చెప్పారు. అర్హత ఉన్నప్పటికీ తమకు ప్రయోజనం కలగలేదని అర్జీలు వస్తే వాటిని తక్షణమే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. అర్హులందరికీ ఈ పథకం కింద ప్రయోజనం దక్కాలి అన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఏయే కారణాల వలన ఆర్థిక ప్రయోజనం దక్కలేదో సంబంధిత శాఖల అధికారుల ద్వారా వివరాలు తెలుసుకొని తల్లిదండ్రులకు తెలియజేయాలని చెప్పారు. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో 10 లక్షల మంది ప్రజలతో యోగాసనాలు వేయించేలా ఇస్తున్న శిక్షణలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న అందరూ పాల్గొనేలా చూడాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ చెప్పారు. యోగాసనాలు వేసే వేదికలను, పాల్గొనే వారికి ఇచ్చే సర్టిఫికెట్లను ఇప్పటినుంచే సిద్ధం చేయటంపై దృష్టి పెట్టాలని దిశా నిర్దేశం చేశారు. యోగా వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలకు వివరించి యోగాసనాలను నిత్యజీవితంలో భాగం చేసుకునేలా చూడాలన్నారు. ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ అనుబంధ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఫారం పాండ్స్, ఫిషింగ్ పాండ్స్ నిర్మాణాలను చేపట్టాలన్నారు. ఫారం పాండ్స్ నిర్మాణంపై ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు ఆమె తెలిపారు. కమ్యూనిటీ ఇంకుడు గుంతలను కూడా తవ్వించాలన్నారు. ప్రస్తుతం రోజు వారీ సగటు కూలి రూ.251గా ఉందని, దీనిని రూ.275 కు తగ్గకుండా చూడాలన్నారు. ఉద్యానవన శాఖ ద్వారా మొక్కలను పెంచడంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ, ఇతర ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. భూసార పరీక్షలు చేయించుకుని స్థానిక వాతావరణ పరిస్థితులకు తగిన మొక్కలను రైతులు నాటేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. " వనం - మనం " కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు, హాస్టళ్ల ప్రాంగణాలలో మొక్కలను విరివిగా నాటి, వాటి సంరక్షణ బాధ్యతను సంబంధిత కార్యాలయాల (తరువాయి 4లో...)

# మార్కాపురం నియోజకవర్గ టీడీపీ పరిశీలకునిగా కనుమూరి బాజి చౌదరి



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జూన్ 16)

మార్కాపురం నియోజకవర్గ పరిశీలకునిగా కనుమూరి బాజి చౌదరిని తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియమించింది. గతంలో నంద్యాల జిల్లా బనగానపల్లి నియోజకవర్గ పపిశీలకునిగా పనిచేసి రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలుపులో కీలకంగా వ్యవహరించారు. అలాగే తదుపరి జరిగిన సార్వత్రిక ఎన్నికలలో నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బిసి జనార్ధన్‌రెడ్డి గెలుపునకు కృషి చేశారు. ప్రస్తుతం క్యాబినెట్‌లో మంత్రిగా బిసి జనార్ధనరెడ్డి ఉన్నారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకునిగా నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి బాజి చౌదరి ధన్యవాదములు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని బాజి చౌదరి తెలిపారు. పార్టీ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తానని తెలిపారు.

# పి 4 బంగారు కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

వ్యాపారం కొరకు రూ.50 వేలు, కంచర్ల మహాలక్ష్మి ఇంటి నిర్మాణం కొరకు రూ.50 వేలు నగదు అందజేశారు. అలాగే రూ.50 వేలు విలువచేసే వినికిడి యంత్రాలను పద్మ, వెంకట శేషమ్మ, కోటేశ్వరమ్మ లకు అందజేశారు. బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్ ను పెదగంజాం గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, వెలుగు అధికారులు కె రవికుమార్, జి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.







# తల్లికి వందనం పథకం ప్రయోజనం దక్కలేని అర్జీలను సత్వరమే పరిష్కరించాలి




అధికారులకు , సిబ్బందికి అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగులో ఉన్న గోకులం షెడ్డుల నిర్మాణ బిల్లులు వారం రోజుల్లో జమ అవుతాయని ఆమె తెలిపారు. హౌసింగ్ పథకంలో లబ్ధిదారులకు ప్రభుత్వం ఇస్తున్న అదనపు ఆర్థిక సహాయాన్ని కేవలం ఇళ్ల నిర్మాణానికే వారు వినియోగించేలా చూడాలని కలెక్టర్ చెప్పారు. ప్రతి వారం ఇళ్ల నిర్మాణంలో పురోగతి స్పష్టంగా కనిపించేలా పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. ఆరేళ్ల లోపు చిన్నారులందరూ ఆధార్ కార్డులు పొందేలా చూడాలని చెప్పారు. పాఠశాలల్లో టాయిలెట్లను తనిఖీ చేసి సంబంధిత ఫోటోలను యాప్ లో రెగ్యులరుగా అప్లోడ్ చేసేలా చూడాలని స్పష్టం చేశారు. సిటిజన్ ఈ-కేవైసీ కూడా త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పి సీఈవో చిరంజీవి, డ్వామా పిడి జోసఫ్ కుమార్, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, డిపిఓ గొట్టిపాటి వెంకట నాయుడు, బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, స్టెప్ సీఈవో శ్రీమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చనిపోవాలని నిర్ణయించుకున్న యువతిని రక్షించిన యడ్లపాడు ఎస్ఐ శివ రామకృష్ణ

## సెల్ టవర్ ఆధారంగా మహిళను గుర్తించిన ఎస్ఐ బృందం
## నిండు ప్రాణాన్ని కాపాడిన యడ్లపాడు పోలీసులను అభినందించిన సీనియర్ సిటీజన్స్



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 16)**

యడ్లపాడు గ్రామానికి చెందిన గాడిపర్తి సురేష్ అనే వ్యక్తి డయల్ 100 నంబర్‌కు కాల్ చేసి, తన చెల్లెలు ఆమె భర్తతో విభేదాల కారణంగా మనస్తాపానికి లోనై చనిపోతున్నానని చెప్పిందని తెలిపాడు. సమాచారం అందుకున్న ఎడ్లపాడు ఎస్ఐ శివరామకృష్ణ సదరు మహిళతో ఫోన్‌లో మాట్లాడగా ఆమె జీవితం పై విరక్తి చెందానని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసింది. ఈ సమాచారాన్ని అత్యవసరంగా స్వీకరించిన యడ్లపాడు ఎస్ఐ శివరామకృష్ణ వెంటనే స్పందించి, సంబంధిత మొబైల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా సదరు మహిళకు చెందిన సెల్ టవర్ లొకేషన్‌ను గుర్తించి, సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం తక్కెళ్లపాడు గ్రామ శివారులో ఆమెను గుర్తించి సురక్షితంగా యడ్లపాడుకు తీసుకు వచ్చారు. అనంతరం ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివరామకృష్ణ మండల ప్రజలకు సూచిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, శక్తి మొబైల్ యాప్ వంటి సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ఈ సేవలు ప్రజల ప్రాణ రక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయని ఎస్సై తెలియజేశారు.



# లాడ్జిల్లో దిగే వారి పూర్తి వివరాలు సేకరించాలి

## ఎస్ఐ వి వేమన

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 16)**

లాడ్జిల్లో దిగే వారి పూర్తి వివరాలు సేకరించుకోవాలని పొదిలి ఎస్ఐ వి వేమన అన్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని లాడ్జి యజమానులతో పోలీస్ స్టేషన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాడ్జి యజమానులు లాడ్జిలలో దిగే వారి వివరాలు కచ్చితంగా సేకరించాలన్నారు. వారి ఆధార్ కార్డులు కచ్చితంగా తీసుకున్న తర్వాతే వారికి రూములు ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా అనుమానిత వ్యక్తులు లాడ్జిలలో ఉన్నట్లయితే తమకు సమాచారం అందించాలన్నారు.

# కొండపి వ్యవసాయ అధికారిగా మాల్యాద్రి

**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 16)**

కొత్త వ్యవసాయ అధికారికి స్వాగతం పాత వ్యవసాయ అధికారికి వీడ్కోలు చెప్పిన కొండపి మండల అగ్రికల్చర్ సిబ్బంది కొండపి మండల నూతన వ్యవసాయాధికారిగా మాల్యాద్రి సోమవారం బాధ్యతలు స్వీకరించారు . కొత్తగా వచ్చిన ఈవోని 19 పంచాయితీల పరిధిలోని రైతు భరోసా అధికారులు శాలువా కప్పి ఘనంగా స్వాగతించారు. అనంతరం పాత వ్యవసాయాధికారి డి.విజయ్ కుమార్ ఉలవపాడు బదిలీ కాగా, డివిజయ్ కుమార్‌ను ఘనంగా వీడ్కోలు పలికారు . ఈ కార్యక్రమంలో 19 పంచాయతీల రైతు భరోసా అధికారులు రైతులు పాల్గొన్నారు.







# పిజిఆర్‌ఎస్‌లో నమోదైన ప్రతి అర్జీని పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 16)

పిజిఆర్ఎస్ లో నమోదైన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, వాటికి పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు మా సమస్యలను పరిష్కరించాలంటూ కలెక్టర్ కలిసి వినతి పత్రాల ద్వారా కోరారు. తన పరిధిలో ఉన్న వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపగా కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు, కుంటలు, సాగునీటి కాల్వల ఆక్రమణలను మూడు నెలలలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలతో వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లాలో 24,327 నీటి సంఘాల కమిటీలు ఉన్నాయన్నారు. 48,020 ఎకరాలు నీటి సంఘాల పరిధిలో ఉన్నాయన్నారు. 305 చెరువులు, కుంటలు ఆక్రమణకు గురయ్యాయన్నారు. 2,449 మంది అక్రమణదారులు 299 ఎకరాలను ఆక్రమించారని చెప్పారు. ఆక్రమణలు తొలగించే ప్రక్రియకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలలో తమ పేర్లు నమోదు చేసుకున్న వారంతా ఈనెల 21 తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనాలని కలెక్టర్ చెప్పారు. అంతర్జాతీయ కార్యక్రమానికి అనుబంధంగా సూర్యలంకలో పదివేల మందితో యోగాసనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 6.74 లక్షల మంది యోగాంధ్రలో పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. పీఈటి ఉపాధ్యాయులు వెయ్యి మంది, ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఒక వెయ్యి మంది, కేర్ నేచురోపతి మెడికల్ కళాశాల విద్యార్థులు 500 మంది, యోగాంధ్రలో నమోదు చేసుకున్న వారంతా హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 19న చీరాల నగరవణంలో యోగాంధ్ర అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియా, డిఆర్‌డిఏ పి డి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలన మనందరి బాధ్యత

### - ఎంపిడిఓ మహబూబ్ బాష - బాలలందరిని బడికి పంపిద్దాం

### బాలకార్మిక వ్యవస్థను అంతం చేద్దాం

(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, జూన్ 16)

బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలన మనందరి బాధ్యత అని వెలిగండ్ల మండల బంగారు బాల్యం కమిటీ చైర్మన్, ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా అన్నారు.ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ మాసం సందర్భంగా సోమవారం వెలిగండ్ల ఎం.పి.డి.ఒ కార్యాలయం నందు సర్వశిక్షా అభియాన్, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్,బంగారు బాల్యం కమిటీ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై సి ఆర్ ఎ ఎఫ్ రూపొందించిన గోడ పత్రిను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎం.పి.డి.ఒ మాట్లాడుతూ బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలన మనందరి బాధ్యత అని భారత ప్రభుత్వం 2016 సెప్టెంబర్ 1న బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రత్యేక సవరణ చట్టాన్ని తీసుకు వచ్చిందని దీని ప్రకారం 14 ఏళ్ళ లోపు ఉన్న పిల్లలు ఎవరూ, ఎక్కడా పని చేయడానికి వీలులేదని,14 నుండి 18 ఏళ్ళ వయసు గల వారిని ఎలాంటి ప్రమాదకరమైన ప్రదేశాల్లో పని చేయించకూడదని ఎవరైనా అతిక్రమిస్తే కఠిన శిక్షలను అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు.ఎం.ఈ.ఒ రామిరెడ్డి మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రభుత్వాలే కాకుండా స్వచ్ఛంద సంస్థలు భాగం పంచుకుంటున్నాయని ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం 2025 యొక్క థీమ్ “బాలల కోసం సామాజిక రక్షణను విస్తృతం చేయండి బాల కార్మిక వ్యవస్థను అంతం చేయండి” అనే నినాదంతో బడి ఈడు బాలలందరిని బడిలో చేర్పించి, బాలకార్మిక వ్యవస్థను అంతం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ అన్నమ్మ, సీనియర్ అసిస్టెంట్ ఎస్కె ఖాదర్ బాషా, ఐ సిడిఎస్ బ్లాక్ కోఆర్డినేటర్ గంధం శ్యామ్యూల్ గెర్షోమ్, బంగారు బాల్యం సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, ఎంపిడిఒ సిబ్బంది రఘురామ్, సాయి మహతి, ఐసిడిఎస్ సిబ్బంది ఎస్‌డి రసూల్, తదితరులు పాల్గొన్నారు.



# కొండపి సచివాలయానికి బారులు తీరిన తల్లులు

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 16)

తల్లికి వందనం వర్తించని పిల్లలు తల్లులతో కొండపి సచివాలయం కిక్కిరిసిపోయింది. తల్లికి వందనం డబ్బులు జమకాని పిల్లలకు సోమవారం నుంచి సచివాలయాల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చు అని కూటమి ప్రభుత్వం అనడంతో కొండపి సచివాలయానికి పిల్లలు, తల్లులు బారులు తీరారు. సర్వర్ మొరాయించడంతో పిల్లలు, తల్లులు అసహనం వ్యక్తం చేశారు. గడువు నాలుగు రోజులే ఉండడంతో సచివాలయానికి లబ్ధిదారులు పోటెత్తారు. దీంతో కొండపి సచివాలయం తల్లికి వందనం డబ్బులు పడని లబ్ధిదారులతో నిండిపోయింది.






# పిజిఆర్‌ఎస్‌లో అందిన అర్జీలను నిర్ధేశించిన సమయంలోగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)

పిజిఆర్‌ఎస్‌లో అందిన అర్జీలను నాణ్యతతో నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” (పిజిఆర్‌ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్, జాన్సన్, విజయజ్యోతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా అందిన దరఖాస్తులకు నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. నిబంధనల మేర ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, నిబంధనల మేరకు లేని దరఖాస్తులను అందుకు గల కారణాలను స్పష్టంగా ధరఖాస్తుదారుడికి తెలియజేయాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన ప్రతి అర్జీనీ సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఓబిసి మహిళ అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 16)

ఆంధ్రప్రదేశ్ ఓబిసి సంఘ అధ్యక్షులు రైల్వే బోర్డ్ సలహాదారులు అంగిరేకుల వర ప్రసాద్ ముఖ్య అతిథిగా ఓబీసీ మహిళ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్నాడు జిల్లా ఇంచార్జ్ గంజర్ల ఆదిలక్ష్మి అధ్యక్షతన ఓబిసి మహిళ సంఘం కమిటీ ఎన్నుకోవడం జరిగినది. మాచర్ల నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలిగా తురక అంజమ్మ. మాచర్ల మండల అధ్యక్షురాలిగా పిట్ల శివకుమారి. మండల కార్యదర్శిగా బొమ్ము హనుమాయమ్మ, ఓబిసి దుర్గి మండలం మహిళ అధ్యక్షురాలిగా తిప్ప బత్తుల రాణి, ఉపాధ్యక్షురాలుగా చిట్టేటి రమణ, కార్యదర్శిగా దేవుళ్ళ లక్షవమ్మను ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా బిసి మహిళలను ఉద్దేశించి అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఓబిసి సబ్ ప్లాన్ ప్రకటించి చట్టబద్ధత కల్పించాలని ప్రధానిని కోరారు. గంజర్ల ఆదిలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిసి మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఓబీసీ మహిళలు పాల్గొన్నారు.

# వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థాన కమిటీ ముఖ్య సమావేశం

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 16)**

వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థాన కమిటీ ముఖ్య సమావేశం మార్కాపురంలోని బీసీ భవన్‌లో సోమవారం ఉదయం 11 గంటల నుంచి నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ మాట్లాడుతూ కాటంరాజు గంగాభవాని దేవతల ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల యాదవ సోదరులు భక్తుల యొక్క సహకారం తీసుకోవాల్సిన అవసరం ఉందని తమ వంతు వాటాగా ఒక కోటి రూపాయలు దేవాదాయ ధర్మాదాయ శాఖ వారికి జమ చేస్తే మరో రెండు కోట్ల రూపాయలు ఆ శాఖ వారు కేటాయిస్తారని తాను సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపారని తెలిపారు. ప్రత్యేకంగా యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం ప్రాంతాల యాదవ భక్తుల యొక్క సంపూర్ణ సహకారాలు కాటంరాజు గంగాభవాని దేవతల భక్తుల పూర్తి స్థాయి సహాయ సహకారాలతో నభూతో న భవిష్యతి అన్న రీతిలో ఆలయ నిర్మాణాన్ని చేపట్టేందుకు అనుభవజ్ఞులైనటువంటి సిద్ధాంతుల యొక్క సలహాలతో ముందుకు వెళ్తామని తెలియజేశారు. అన్ని ప్రాంతాల వారి యొక్క ప్రాతినిధ్యాన్ని కల్పిస్తూ కాటంరాజు ఆలయ కమిటీలో వివిధ హోదాల్లో స్వచ్ఛందంగా సేవలు అందించే వారిని గుర్తించి పదవుల పంపిణీ చేస్తామని తెలియజేశారు. ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పిఎల్‌పి యాదవ్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నటువంటి కాటంరాజు స్వామి భక్తులనే కాక ఇటీవల కాలంలో కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి విచ్చేయుచున్న భక్తుల యొక్క సహకారాన్ని కూడా పొందాల్సినటువంటి అవసరం ఉందని తెలిపారు. ఆలయం వద్ద ఇప్పటికే 25 లక్షలు రూపాయలతో నిర్మించినటువంటి భోజనశాల చూసినటువంటి యాత్రికులు అక్కడ ఉన్నటువంటి వసతులకు మెచ్చి తాము కూడా ఇటువంటి భోజనశాల నిర్మాణానికి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తామని ప్రకటించడం ఎంతో ఆనందించదగ్గ విషయమని తెలిపారు. శ్రీ కాటమరాజు ఆలయ పరిసరాల్లో ఉన్నటువంటి శివ ఆలయానికి తాను ఇచ్చిన వెండి నాగాభరణాన్ని కమిటీ అధ్యక్షులు గుమ్మా గంగరాజుకు అందజేస్తున్నానని దానితో పాటే స్వామివారికి చెందిన కొన్ని వెండి వస్తువులను కూడా చైర్మన్‌కు అందజేసి త్వరలో నూతన కమిటీ అకౌంట్ ని ఓపెన్ చేసి సదరు బ్యాంకులో లాకర్‌ను కూడా తీసుకుని స్వామి వారికి ఉన్నటువంటి వివిధ వెండి వస్తువులను అందులో ఉంచాలని సలహా ఇచ్చారు. అదే తరహాలో మార్కాపురం డివిజన్లో ఉన్న పలువురు పెద్దల వద్ద స్వామివారికి చెందినటువంటి ఎలాంటి వెండి వస్తువులు బంగారు వస్తువులు ఉన్న నగదు ఉన్న ఆలయ కమిటీ వారికి అందజేసి తగు రసీదు పొందవలసినదిగా, అట్లు చేర్చిన వస్తువులను బ్యాంకు లాకర్ లో ఉంచవలసినదిగా కమిటీలో తీర్మానం చేసి ఉన్నందున వస్తువులు తమ దగ్గర ఉన్న వారు అన్యథా భావించక అప్పగించవలసిందిగా మనవి చేశారు. ఈరోజు జరిగిన ఈ సమావేశంలో తమకు సేవ చేసే అవకాశం ఉంటే తగిన పదవులు ఇవ్వమని అడిగి ముందుకు వచ్చిన వారికి చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, రియల్ ఎస్టేట్ మేకనబోయిన గురు ప్రసాద్ యాదవ్, ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, ఉపాధ్యక్షులుగా పాముల పోలురాజు యాదవ్, గంగుల ఎల్లయ్య యాదవ్, బండి రాజగోపాల్ యాదవ్, మెట్ల చెంచయ్య యాదవ్, ఈర్ల ఎర్రయ్య యాదవ్, పాముల పోలురాజు యాదవ్ (ఆర్మీ), నియమించడం జరిగింది. కార్యనిర్వాహక కార్యదర్శులుగా గుమ్మ బాలనాగయ్య యాదవ్ లాయర్, నక్కా శ్రీను యాదవ్, లను నియమించగా కార్యదర్శులుగా కాయ కాకుల శ్రీనివాసులు యాదవ్, భక్తుల కృష్ణమూర్తి యాదవ్, ఓ లక్ష్మీనారాయణ యాదవ్, బోరి గొర్ల గాలయ్య యాదవ్, అంగిరేకులు ఆదినారాయణ యాదవ్, నాగం వెంకటేష్ యాదవ్, రాగాల ఈశ్వర్ కుమార్ యాదవ్, ఈర్ల రాజశేఖర్ యాదవ్, యానా వెంకటేశ్వర్లు యాదవులను నియమించారు. అదేవిధంగా కమిటీ కార్యవర్గ సభ్యులుగా చేతుల శ్రీనివాస్ యాదవ్ (ఆర్టీసీ), ముంగమూరి వెంకట్ నారాయణ యాదవ్, పోలయ్య యాదవ్, గొర్ల పెద్దరామయ్య యాదవ్, బుర్రి బుల్లెట్ శ్రీను యాదవ్, గుమ్మ అంకయ్య యాదవ్, తోకల ఎల్లయ్య యాదవ్ లను నియమించారు. అదేవిధంగా ఆలయ కమిటీ గౌరవ సలహాదారులుగా మూఢమంచు కొండ గురువయ్య యాదవ్, రాజగుర్ల పిచ్చయ్య యాదవ్, కాకర్ల శ్రీనివాసులు యాదవ్, గుమ్మ ఎల్లేష్ యాదవ్, బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, కేతన్ శ్రీనివాసులు యాదవ్, నాలి కొండయ్య యాదవ్, అడక రాజగోపాల్ యాదవ్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు యాదవ్‌లు ఏర్పాటు చేశారు.



# ప్రధాని మోదీ పాలన దేశ సమగ్ర ప్రగతికి అంకితం

## బిజెపి జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 16)**

ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధాని మోదీ పాలన దేశ సమగ్ర ప్రగతికి అంకితమైంది. జాతీయ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమం, డిజిటల్ పరివర్తన, పేదరిక నిర్మూలన దిశగా సాగింది. దేశం ఆర్థికంగా బలపడింది. నాలుగో ఆర్థిక శక్తిగా ఎదిగింది. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేసిందన్నారు. ప్రధాని మోదీ పాలనలో.. పీఎం ఆవాస్ యోజన కింద పేదలకు 4.50 కోట్ల ఇళ్లను కట్టించారు. మరో 3 కోట్ల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆయుష్మాన్ భారత్ తో 50 కోట్ల మందికి పైగా ఆరోగ్య భరోసా కల్పించారు. రైతుల కోసం పీఎం కిసాన్, సాయిల్ కార్డ్, కిసాన్ క్రెడిట్ కార్డ్స్ తెచ్చారు. మహిళల ఆత్మాభిమానం నిలిపేలా 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించారు. ఉచిత వంట గ్యాస్, జన్ ధన్ యోజన, ముద్ర వంటి అనేక పథకాలు ప్రవేశపెట్టారు. మన యోగాకు ప్రపంచ ఖ్యాతి తెచ్చారు. "సబ్ కా సాథ్ సబ్ కా విశ్వాస్" మంత్రంతో సమ్మిళితమైన, అభివృద్ధి ప్రధానమైన, అవినీతి రహితమైన పాలనను ప్రధాని మోదీ అందిస్తున్నారు. అందుకే ఆయన్ని ప్రపంచం విశ్వ నాయకునిగా కీర్తిస్తోంది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు పివి శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసులురెడ్డి, సీనియర్ నాయకులు కొండశెట్టి వెంకటరమణయ్య, బిజెపి టౌన్ అధ్యక్షులు నారాయణరెడ్డి, వెంకట్, ముక్కు వెంకట్‌రెడ్డి, నవీన్, నరసింహులు, మస్తానయ్య, మనోజ్, గుమ్మ సుబ్బారావు, త్రిమూర్తులు,గోమ్స్, మునగా మాల కొండయ్య, సత్యం, తదితరులు పాల్గొన్నారు.




# పశువైద్యాధికారిగా బాధ్యత స్వీకరించిన శివరామకృష్ణ



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 16)**

పొన్నలూరు పశువైద్యశాల వైద్యాధికారిగా డాక్టర్ జె శివరామకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. శివరామకృష్ణ చౌటపాలెం పశువైద్యశాల నుంచి పొన్నలూరు పశువైద్యశాలకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ వారు అందజేస్తున్న పశువుల గోకులం షెడ్లు, పశుగాసాలు పెంపకం, పశువుల భీమా మరియు సబ్సిడీపై అందిస్తున్న పశువుల దాన వంటి పథకాలను మండలంలోని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# నూతన మండల వ్యవసాయ అధికారి బాధ్యతలు స్వీకరణ



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 16)**

సాధారణ బదిలీల్లో భాగంగా నూతన వ్యవసాయ అధికారి వడ్డే రాము పొన్నలూరు వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. వ్యవసాయ శాఖ, సచివాలయ వ్యవసాయ సహాయ అధికారులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతించారు. పొన్నలూరులో ఇప్పటివరకు పనిచేసిన పూర్ణచంద్రరావు సింగరాయకొండ వ్యవసాయ అధికారిగా వెళ్లడంతో కందుకూరులో వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న రాము పొన్నలూరు వ్యవసాయాధికారిగా నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మందుబాబులకు రూ.2 లక్షలు జరిమానా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఉత్తర్వుల మేరకు విజబుల్ పోలీసింగ్, వాహన తనిఖీలలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో 20 మందిని సోమవారం కోర్టు వారి వద్ద హాజరు పరిచారు. 20 మంది వాహనదారులకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున 20 మంది వాహనదారులకు రూ.2,00,000 జరిమానా విధించినారని సీఐ పాండు రంగారావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, వాహనదారులందరూ ఎంవీ యాక్ట్ రూల్స్ పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

# నివేదికను రెండు వారాల్లో సమర్పించాలి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)**

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో హైకోర్టులో ఫైల్ చేసిన కేసు విచారణలో భాగంగా సోమవారం అమరావతిలోని హైకోర్టుకు రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తుల్లిబిల్లి అశోక్ బాబు,మాలలు జేఏసీ అధ్యక్షులు అన్నవరపు కిషోర్, లాయర్ శివప్రసాద్ రెడ్డి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ సరైన జనాభా లెక్కలు తీయకుండా, సుప్రీంకోర్టు చెప్పిన ఎంపిరికల్ డేటా తీసుకోకుండా, క్యారీ ఫార్వర్డ్ అనేటటువంటి ఏలో ఉన్న అవకాశాల్ని బీలోకి అక్రమంగా లబ్ధి పొందుతున్న విధానాలు మీద ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థానానికి విన్నవించడం జరిగిందన్నారు. మాల ఉద్యోగుల సంఘం ఫైల్ చేసిన కేసు వాదనను లాయర్ శివప్రసాద్ రెడ్డి, హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ కుమార్ ఠాగూర్ , చీమలపాటి రవి ముందు వినిపించారు. వాదనన్న గౌరవ సర్వోన్నత న్యాయస్థానం ప్రభుత్వాన్ని వర్గీకరణకు సంబంధించిన నివేదికను రెండు వారాల్లో సమర్పించమని సూచించిందని రాష్ట్రమాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తుల్లిబిల్లి అశోక్ బాబు తెలిపారు.

# పెద్దారవీడు మండల వ్యవసాయ అధికారిగా లక్ష్మీనారాయణ



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 16)**

మండల వ్యవసాయ అధికారిగా లక్ష్మీనారాయణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం బదిలీల పై దొనకొండ నుంచి పెద్దారవీడుకు బదిలీ అయినట్లు ఆయన తెలిపారు.

# చేనేతలకు మంచి రోజులు వచ్చాయి

**కుప్పడం పట్టు చీరలకు జాతీయ స్థాయి గుర్తింపు**
**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 16)**
కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి గుర్తింపు లభించడంతో చేనేతలకు మంచి రోజులు వచ్చాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి గుర్తింపు లభించడంపై చేనేత సహకార సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కేంద్ర ప్రభుత్వానికి స్పష్టంగా నివేదించడంతో జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కార్మికుల కలలు నెరవేరాయన్నారు. అవార్డు వచ్చేలా కృషి చేశారని కలెక్టర్ వెంకట మురళి కి చేనేతలు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. చీరాల కుప్పడం పట్టు చీరలకు గుర్తింపు లభించడం ద్వారా చీరలకు మంచి డిమాండ్ పెరుగుతుందని కలెక్టర్ చెప్పారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న చేనేత కార్మికుల కలలు నెరవేరుతాయన్నారు. చేనేత వృత్తికి మంచి డిమాండ్ ఉంటుందన్నారు. తద్వారా చేనేతల సమస్యలన్నీ తీరిపోతాయన్నారు. చేనేత కార్మికులందరికీ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. మీ అందరి కృషితోనే కుప్పడం పట్టు చీరలకు ప్రాచుర్యం వచ్చిందన్నారు. గుర్తింపుతో చేనేతలకు ఎంతో మేలు జరుగుతుందని, ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా చేనేత చేనేత జౌళి సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె నాగమల్లేశ్వరరావు, చేనేత సహకార సంఘాల నాయకులు దివి రాంబాబు, జీవి నాగేశ్వరరావు, కె.వి నాంచారయ్య, శ్రీనివాసరావు, పి వెంకట సుబ్బారావు, పి వెంకట సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



# డయేరియా వ్యాధి పై అవగాహన పెంచాలి

**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)**
జిల్లా కలెక్టరేట్‌లోని మీకోసం కాన్ఫరెన్స్ హాల్ నందు స్టాప్ డైఏరియా కార్యక్రమునకు సంబంధించిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అతిసార వ్యాధి అనగా శిశువులకు ఒక్క రోజులో మూడు లేదా అంతకన్నా ఎక్కువ సార్లు పలుచగా విరోచనములు అయినట్లు అయితే దాన్ని అతిసార వ్యాధి అంటారు అని తెలిపినారు. అతిసారవ్యాధి సోకినా శిశువులు తల్లీ పాలు త్రాగలేక పోవడం లేదా తక్కువగా తాగడం, తిన్న ప్రతి ఆహారము వాంతి చేసుకుంటూ ఉండడం, తరచుగా నీళ్ల విరోచనములు కావటం వలన శరీరము డి హైడ్రిషన్ గురికావడం అపస్మారక స్థితిలోకి పోవటం, వేగముగా శ్వాస తీసుకోవడం మొదలగు లక్షణములతో బాధపడుచుంటారు.
దీనిని నివారించుటకు 5 సంవత్సరంలోపు పిల్లల అందరికి రోటా వైరస్ మరియు తట్టు టీకాలు సరి ఆయన సమయములో వేయించడం తల్లిపాలు మాత్రమే ఇవ్వటం అదనపు పోషక ఆహారం పెట్టడం విటమిన్ ఎ సిరప్ తిరిగించుట భోజనమునకు ముందు మరియు మరుగు దొడ్డి ఉపయోగించిన తరువాత చేతులు సబ్బుతో కడుగుకొనటం మొదలగు నివారణ మార్గములను పాటించడం ద్వారా అతిసారవ్యాధిని నివారించవచ్చును. అతిసార సోకిన సమయంలో 5 సంవత్సరంలోపు పిల్లలకు ఓ.ఆర్.ఎస్ ద్రావణము, జింక్ మాత్రలను వైద్యాధికారి సలహా మేరకు ఉపయోగించడం వలన అతిసార వ్యాధిని నివారయించవచ్చును అని కలెక్టర్ తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి పట్టణ మరియు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో అతిసార నివారణకు అవసరమైన అన్ని మందులను, సెలైన్లను అందుబాటులో ఉంచునట్లుగా తెలిపారు. ఓ.ఆర్.ఎస్, జింక్ కార్నెర్లను ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. 5 సంవత్సరంలోపు పిల్లలకు ప్రతి గృహమునకు ఒక ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్ ను సరఫరా చేయవలసినదిగా ఆదేశించారు వైద్యాధికారులు వారి ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని లైన్ డిపార్ట్మెంట్ వారి సహాయ సహకారములతో అతిసారవ్యాధి నివారణ పై అవగాహన శిబిరాలు నిర్వహించి పిల్లల్లో వచ్చు అతిసారవ్యాధి మరణములను నివారించవల్సినదిగా తెలిపారు. ప్రతిరోజు అతిసారవ్యాధికి సంబందించిన రిపోర్ట్సను డిఐఓ మెయిల్‌కు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, డిఆర్ఓ ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్, జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.



# డబ్బులు తీసుకునేందుకు పోస్టాఫీస్ వద్ద బారులు తీరిన మహిళలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)
కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే పిల్లలకు తల్లికి వందనం పేరుతో తల్లి ఖాతాలో అమౌంట్ వేస్తామని చెప్పి నిలబెట్టుకున్నారు. కూటమి ప్రభుత్వం తల్లి ఖాతాలో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు ఒక్కో విద్యార్థికి రూ.13 వేలు చొప్పున తల్లుల ఖాతాల్లోకి వేయడం జరిగింది. ఆ డబ్బులు తీసుకునేందుకు సోమవారం మహిళలు ఒంగోలు పోస్ట్ ఆఫీస్ వద్ద బారులు తీరారు.







# అర్హులైన పేదలందరికీ ఇంటి నివేశన స్థలాలు ఇవ్వాలి

## రైతు సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య డిమాండ్




**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 16)**

అర్హులైన పేదలందరికీ ఇంటి నివేషణ స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఈరోజు పెద్దారవీడు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం తహసీల్దార్ శైలేంద్ర కుమార్‌కు వినతి పత్రం, నివేశన స్థల దరఖాస్తులు అందజేశారు. ఈ ధర్నాకు హాజరైన రైతు సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడుతూ మండల కేంద్రమైన పెద్దారవీడు గ్రామ లో అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు అందలేదని అనేక సంవత్సరాల నుండి కుటుంబాలు పెరిగి అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న వారి సంఖ్య పెద్ద మొత్తంలో ఉన్నాయని వారందరికీ విచారించి అర్హులైన వారి జాబితాను తయారుచేసి ఇంటి నివేసిన స్థలాలు ఇవ్వాలని తాసిల్దార్ గారికి విజ్ఞప్తి చేశారు. దోర్నాల రోడ్డులో గల చెరువు పక్కనగల పుచ్చకాయల బోదు వద్ద ప్రభుత్వ భూమి ఉన్నదని,సదరు భూమిలో ఇంటి నివేషణ స్థలాలు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు జి రాజశేఖర్ రెడ్డి, పెద్దారవీడు రైతు సంఘం నాయకులు మూఢమంచి సుబ్బయ్య, బత్తుల కాశయ్య,నాలి వెంకటేశ్వర్లు, బొమ్మన బోయిన కాశయ్య తదితరులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలి

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

## పోలీసు గ్రీవెన్స్‌కు 65 ఫిర్యాదులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)**

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి సమస్యలను ధైర్యంగా ఎస్పీ గారికి మరియు పోలీస్ అధికారులకు విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ, అధికారులు 65 ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, జాబ్, మనీ మోసాలు, ఇతర సమస్యల గురించి ప్రజలు వినతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఆయా ఫిర్యాదుల పై జిల్లా ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి ఫిర్యాదిదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. అలాగే ఫిర్యాదులు స్వీకరించినప్పటి నుండి క్లోజ్ అయ్యేంత వరకు నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కావున అధికారులందరూ వారు తీసుకుంటున్న చర్యల పై రిప్లైలు పంపాలని కూడా ఆదేశించారు. మీకోసం ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ డిఎస్పీ రమణ కుమార్, ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్ధన్‌రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# యోగా ఏర్పాట్ల సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 16)**

ఈ నెల 21న విశాఖలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నోవాటెల్ హెూటల్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఎక్సైజ్ సూపరింటెండెంట్




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)**

ప్రకాశం జిల్లా నూతన ఎక్సైజ్ సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన షేక్ ఆయేషా బేగం సోమవారం జిల్లా ఎస్పీ ఛాంబర్‌లో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన ఆమెకు ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించిన పలు విషయాల పై చర్చించారు. షేక్ ఆయేషా బేగం నెల్లూరు జిల్లా ఏపీఎస్‌బీసీఎల్‌లో విధులు నిర్వహిస్తూ ప్రకాశం జిల్లాకు బదిలీ పై వచ్చారు.

# ఇండో సోలార్, భారత్ పెట్రోలియం పరిశ్రమలు కరేడు గ్రామంలో ఏర్పాటు చేయవద్దు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 16)**

ఇండో సోలార్, భారత్ పెట్రోలియం పరిశ్రమలు కరేడు గ్రామంలో ఏర్పాటు చేయవద్దని భూసేకరణ చేయవద్దని రైతులు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. మార్చి 25వ తేదీన ప్రభుత్వం 43వ జీవోను విడుదల చేస్తూ ఎనిమిది వేల 400 ఎకరాలను భూ సేకరణ చేస్తున్నట్టుగా జీవో జారీ చేసి ఉన్నందున ఎట్టి పరిస్థితులలో మా భూములు ఇవ్వబోమని కలెక్టర్‌కి తెలిపారు. రెండు పంటలు పండించే భూములు ఏవిధంగా పరిశ్రమలు కేటాయిస్తారు అని కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. కలెక్టర్ ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా వ్యవహరించాలని తెలుపగా ఎట్టి పరిస్థితుల్లో మా భూములు ఎట్టి పరిస్థితులలో ఇవ్వబోమని కరాకంటిగా చెప్పటం జరిగింది. అవసరం






అయితే ఫారెస్ట్ భూమి కొన్ని వేల ఎకరాలు నిరుపయోగంగా ఉన్నందున అందులో పరిశ్రమ నిర్మించుకోవచ్చునని రైతులు తెలపగా అది కుదరదని కలెక్టర్ అన్నారు. కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన అనంతరం పత్రిక విలేకరులతో కరేడు రైతులు మీడియా మిత్రులతో మాట్లాడుతూ బలవంతంగా ప్రభుత్వం భూములు తీసుకోవాలని చూస్తే మా శవాలు మీద పరిశ్రమ నిర్మించాలి తప్ప ఏటి పరిస్థితులలో సెంటు భూమిని పరిశ్రమలకు ఇవ్వబోమని రైతులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మిరియం శ్రీనివాసులు, బత్తుల రమణారెడ్డి ,నల్లపరెడ్డి వరదరెడ్డి, ఆల్చూరి కృష్ణారెడ్డి, దాసురి వెంకరెడ్డి, గోపిరెడ్డి బ్రహ్మారెడ్డి, చింతం వెంకటరెడ్డి, బూదే రమణయ్య, నలపరెడ్డి సుధాకర్‌రెడ్డి, కలికి శివారెడ్డి, బొడ్డు గోపాల్‌రెడ్డి, తదితరులు కలెక్టర్‌ని కలిసిన వారిలో ఉన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com